

ప్రభావతి రాత్రి రైల్లో ప్రయాణిస్తూంది.

రాత్రి ప్రయాణాలంటే ప్రభావతికి ఇష్టం ఉండదు. అవతల చూద్దామని ఏమీ కనబడదు. మాట్లాడేవాళ్ళు ఉండరు. నిద్ర రానివాళ్ళు కూడా దుప్పట్లు కప్పి పక్కలు పరుస్తూంటారు.

ఆ కొసని కిటికీ దగ్గర ఒక అతను కూర్చున్నాడు చీకట్లోకి చూస్తూ.

ప్రభావతికి దొరికిన కాలక్షేపం అల్లా అతన్ని పరిశీలిస్తూ కూర్చోడం ఒక్కటే.

అతను ఇటువైపే చూడ్డంలేదు.

ఇంత చక్కని ఆడపిల్ల ఇక్కడ ఉండగా అవతల ఏముంది చెప్మా, అలా కళ్ళు కాచేలా చూస్తాడు?

రైలుపెట్టెలోని పాడు దీపాలు. ఒకదానికి బల్బు లేదు, ఒకటి ఆరుతూ వెలుగుతూ ఉంది. వాటిని చూడక్కర్లేదు. కాని ప్రభావతి బుగ్గల్లో వెలిగిపోతున్న జ్యోతుల్ని చూడకుండా ఎలా ఉండగలుగుతున్నా డతను?

అప్పుడప్పుడు మొహం ఇటు తిప్పుతున్న మాట నిజమేగాని అతని చూపులు మట్టుకు ఎక్కడో ఉన్నాయి. ఆ మొహంలో ఏదో దిగులు, ఏదో ఆలోచన.

తువాలు అడ్డుపెట్టుకుని కొంచెం దగ్గుతున్నాడు.

ప్రభావతి బయటికి చూసింది. జుత్తు రేగింది, ఆమె బుగ్గల్ని తాకగలిగానన్న సంతోషంలో ఎగిరెగిరి పడింది.

చీకటితప్ప ఏం కనబడలేదు.

"క్షయరోగి హృదయంలోని నిరాశలాటి కారుచీకటి" అంటాడేమో ఓ కథకుడు—అనుకుంది ప్రభావతి.

ఉద్యోగరీత్యా ఆమె కొన్ని వందల కథలు చదివింది.

"విశ్వజ్యోతి" పత్రికలో ఆమె పని చేస్తూంది.

అబ్బ ఏం గాలి!

తల లోపలికి తీసుకుంది ప్రభావతి.

అతని బాగ్ భాగ్యం—ప్రభావతి అందమైన చూపులు దానిమీద నిలిచాయి ఈసారి. ఇంతాచేసి అది జిప్ ఊడిపోయి దీనంగా ఉన్న బాగ్. కొన్ని వారపత్రికలూ, ఏదో వ్రాసి టాగ్‌కి గుచ్చబడిన తెల్లకాగితాల బొత్తి ఒకటీ అందులోంచి తొంగి చూస్తున్నాయి.

ప్రభావతికి అతనిమీద గొప్ప జాలి కలిగింది.

ఆ రైలుపెట్టెలోలాగే జీవితంలో కూడా ప్రభావతి ఒంటరితనంతో బాధ పడుతూంది. కావలిసిన తల్లిదండ్రులూ తోబుట్టువులూ వాళ్ళూ అయితే ఆమెకు లేరు. అక్కర్లేని బంధువర్గం చాలా ఉందిట. కాని ఆ రైలుపెట్టెలోని జనం ఆమెను ఎంతగా చూస్తున్నారో ఆ బంధువులూ అంతే చూశారు. ప్రభావతిని కాస్త ఎక్కువకాలం అట్టే పెట్టుకుని ఆదరించి ఓ దారి చూపించినది ఆమె పినతల్లి ఒకావిడ. తల్లీతండ్రీ ఉండి అన్నివిధాలా బాగున్న ఆడపిల్లలకే కట్నాలు పోసి పెళ్ళిళ్ళు చెయ్యలేక చదువులు చెప్పించి ఊరుకోడం జరుగుతూంది, అందుచేత అనాథ అయిన ప్రభావతికి చదువు చెప్పించి ఉద్యోగం చూసుకోమనడంలో పెద్ద తప్పేం కనబడలేదు ఆ పినతల్లికి. అలాగే ప్రభావతి చక్కగా చదువుకుంది.

ఎక్కువగా మనస్తత్వాల్ని పరిశీలించే అవకాశమూ, తన బతుకులోని ఒంటరితనం కొంత పోగొట్టుకోవాలన్న తపనా—ఇవి రెండూ కలిసి ప్రభావతిని రచయిత్రిగా మార్చాయి. చదువుకునే రోజుల్లోనే వ్రాస్తూండేది. తరవాత ఈ పత్రికలో పని దొరికింది. సుఖంగానే గడిచిపోతూంది కాలం. కాని ఎంతో వెలితి.

పురుషుడు తనను ప్రేమించేవాళ్ళు కరువైనప్పుడు ఒంటరినైపోయా ననుకుంటాడు. స్త్రీ తను ప్రేమించడానికి ఎవరూ దొరకనప్పుడు అలా అనుకుంటుంది.

ప్రభావతి ప్రస్తుతం అలాటి ఒంటరితనంతో బాధపడుతూంది.

ఆ బాధకూ, ఆమె ఆ కిటికీదగ్గిర యువకుడిపై చూపిస్తున్న జాలికీ ఎంతో సంబంధం ఉంది.

*అతనికి తను సహాయమూ, ప్రేమా అందివ్వగలిగితే ఎంత బాగుణ్ణు!*—అనే ఊహ కలిగింది ఆమెకు.

ఏదో స్టేషన్లో రైలు ఆగింది. తను పెట్టె ఆగినచోటికి ఎదురుగానే ఉంది టీస్టాలు.

రచయితను ప్రేరేపించేది, కలంపట్టేటట్లు చేసేది సమాజాత్మ తత్త్వజిజ్ఞాస. అన్నిటినీ మించి ఇతరుల కష్టసుఖాలకు స్పందించే హృదయం. అంతకన్న అధికంగా ఆ కష్టసుఖాలను తనవిగా భావించుకొని, పంచుకొనే శక్తి. రచనలో కనుపించే పాత్రలలో రచయిత జీవించవచ్చు కాని ఆ పాత్రలలో ఏ ఒక్కటీ రచయిత కావడం అసంభవం. అయితే ఈ భేదాన్ని ఎవరూ పట్టించుకోరు.

---

అతను లేచి నెమ్మదిగా దిగాడు. అతని నడకలో యువకుడి దర్పం లేదు. మోయలేని బరువేదో మోస్తున్నవాడిలా ఉన్నాడు.

అతను టీ తాగుతూ ఉండగానే గార్డు ఈల వేశాడు.

అతను గొంతుక చేత్తో రాసుకుంటూ టీ తాగుతూ కప్పుమీద గుటకలు వేస్తున్నాడు. పైగా పరధ్యానం.

రైలు కదిలిపోయింది.

ఉలిక్కిపడి టీ వదిలేసి రైలువైపు రాబోయాడు అతను.

నాలుగడుగులు వేశాడో లేదో దగ్గు చుట్టబెట్టేసింది.

ప్రభావతి అదుర్దా పడింది.

పాపం అతను ప్లాట్‌ఫారంమీదే కూలబడ్డాడు.

రైలు సాగిపోయింది.

ఆ సంచీవైపు చూసింది ప్రభావతి. రైలుపెట్టె కలయజూసింది. అంతా నిద్రలో ఉన్నారు.

సంచీ దగ్గిరకి వెళ్ళి అతని చోటులో కూర్చుంది.

ఆ వ్రాతప్రతి తీసింది. 'అరుదెంచని ఆమని' అన్న కథ అది. రచయిత కామరాజు. అతని రచనల్ని తను ఎరుగును. తమ ఆఫీసుకు కొన్ని వచ్చాయి. బావుంటాయి. కాని ఎక్కడా ప్రచురింపబడినట్లు లేదు.

ఆ కామరాజు ఇతడా?!

రచన చదువుతూ రచయితను గురించి ఊహించుకోడం ప్రభావతి అలవాటు. కాని తను ఊహించుకున్నదానికి పూర్తిగా భిన్నంగా ఉన్నా డితను.

అందుకు ప్రభావతి సంతోషించింది. పాఠకుడు ఊహించుకున్నట్లు ఏ రచయితా ఉండడు సాధారణంగా. అలా ఉండకూడదని ప్రభావతి అభిప్రాయం. పాఠకుని ఊహలు తల్లకిందులు చెయ్యడంమీదనే రచయిత విజయం ఆధారపడి ఉంది.

కుతూహలం మరీ ఎక్కువైపోయింది ప్రభావతికి. అందుచేత నిర్భయంగా ఆ సంచీ తన చోటులోకి పట్టుకుపోయి లోపలివన్నీ తీసి చూసింది.

ఎక్కువేం లేవు. ఓ జత బట్టలూ, రెండు తువ్వాళ్ళు. చొక్కా కాలరుదగ్గిర చిరుగు పట్టి ఉంది. ప్రయాణానికే అలాటి బట్టలు వేసుకువెళ్తాడంటే, ఇహ అత నెంత బీదరికంలో ఉన్నదీ వేరే చెప్పక్కర్లేదు. ఓ మూల సీసాలో మాత్రలున్నాయి. అవి క్షయరోగి ఉపయోగించే మాత్రలు.

అలాగ ప్రభావతికి తెలియడానికి ఓ కారణం ఉంది. ఇటీవల తమ ఆఫీసునించి తిప్పిపంపబడిన ఓ కథలో క్షయరోగి ఉపయోగించే మందులూ మొదలయినవాటి గురించి వివరంగా ఉంది. సమాచారాలు, జాబితాలు కచ్చితంగా ఇస్తే వాస్తవికత నిండిన రచన చేసినట్లని కొందరు కథకులు అనుకుంటున్నట్లు ప్రభావతికి తోచింది.

ఆ టాబ్లెట్లవైపు చూస్తూండగానే ప్రభావతి హృదయం [illegible] పోయింది.

మొదట పక్క స్టేషనులో ఆ సంచీ అప్పగిద్దామనుకుంది. కాని నాలుగు స్టేషనులు దాటినా ప్రభావతి కదలలేదు.

హఠాత్తుగా అతను టిక్కెట్టూ డబ్బూ సంచీలో మర్చిపోయాడేమో అని వెతికింది. సంచీ అరలో ఓ కవరుతప్ప ఏం దొరకలేదు. కాస్త సంతోషించింది.

అది అంటించని పోస్టుకవరు. అందులో ఓ ఉత్తరం.

*తనేం చేస్తున్నదీ ప్రభావతికి తెలిసేలోపుగానే ఆమె ఆ ఉత్తరాన్ని చదువుతూ*

రుద్రాభట్ల నరసింగరావు

పోయింది.

"ప్రియమైన స్నేహితుడా,

"—అని పిలుచుకోదగినవాడివి నువ్వు ఒక్కడివే మిగిలావనిపిస్తోంది నాకు.

"ఈ జబ్బు వచ్చినవాళ్ళే బంధువులు దూరం చెయ్యడాన్ని అర్థం చేసుకోగలను నేను. డబ్బు అడుగుతానేమో అని భయం. తమ పిల్లలకు ఎక్కడ పెళ్ళిళ్ళు కాకపోతాయో అన్న భయం.

"కాని స్నేహితులే నన్ను వదిలేశారు—నువ్వు ఒక్కడివి తప్ప.

"నీకోసం విధిగా బతకాలనిపిస్తూంటుంది నాకు.

"కాని ఈ రోగం ఏం మిగిల్చింది నాకు? చైతన్యవంతమైన జీవితాన్ని, స్నేహాన్ని కోరుకున్నాను నేను. మరణ సదృశమైన నిశ్శాంతి, స్నేహం సౌందర్యం మొదలైన భావాలన్నిటికీ దూరమయ్యానన్న నిరాశే మిగిలింది.

"శానిటోరియంలో చేరడానికి కావలసిన ఏర్పాట్లన్నీ చేస్తున్నావు. వద్దు, మిత్రుడా, నామీద ఆధారపడినవాళ్ళు ఉన్నారు. ఈపాటి ఓపిక ఉండగా ఆసుపత్రిలో పడుకోడానికి నాకు కుదరదు. శానిటోరియంలో దినాలు పరస్పర ప్రతిధ్వనులుగా గడుస్తాయి. దిగులుగా ఉంటుంది. దాన్ని నేను భరించలేను. తరవాత, ప్రభుత్వం ఆసుపత్రుల సంగతి మనకందరికీ తెలిసినదే. చిన్నా పెద్దా మామూళ్లు చదివించుకోడంతో మన పని సరి.

"ఈ మధ్య ఏం వ్రాశావు? ప్రచురించబడడం లేదని నువ్వు నిరుత్సాహ పడుతున్నట్టున్నావు. నీ రచనలు ఎంత గొప్పవో నీకు తెలీకపోయినా నాకు తెలుసు. వాటిలోని అందాలు నాలాటి రసపిపాసులకు మకరందాలు.

"ఏనాటిదో నీ రచన ఒకటి నా కాగితాల్లో దొరికితే తీసి సాపు వ్రాశాను. దాన్ని నీ అనుమతి లేకపోయినా పంపుతాను.

"నేను నీకు పూర్తి ప్రచారకుడనీ, ప్రోత్సాహకుడనీ ఏమేమో వ్రాస్తుంటావు. అవన్నీ చదువుతూంటే నాకు సిగ్గుగా ఉంటుంది. స్నేహితుడు గొప్ప రచయితగా వెలుగొందాలని నా ఆకాంక్ష. అంతా నా స్వార్థమే...."

అంతవరకే ఉంది ఆ ఉత్తరంలో. అత నెవరో రచయిత—మిత్రుడన్న మాట.

పెద్ద స్టేషనులో హడావిడి, సందడి అంతా ఒక్కసారి కనబడి ఉలిక్కిపడింది ప్రభావతి.

దిగి, కూలీ సామానులు తీసుకొని ముందు నడుస్తూండగా బయటికి వెళ్ళింది.

ఆ సంచి స్టేషన్‌మాస్టరుకు అప్పగిద్దామన్న ఆలోచన మానుకుంది. ఏవో ప్రశ్నలు వేస్తారు. అదో గొడవ.

ఇంటికి వచ్చి, బాగా అలిసిపోయి ఉందేమో వెంటనే నిద్రపోయింది ప్రభావతి.

మరునాడు 'అరుదెంచని ఆమని' కథ సిటీ బస్సుకోసం నిరీక్షిస్తూ కొంత, బస్సులో కూర్చుని కొంత, ఆఫీసు మేడ మెట్లెక్కుతూ కొంత చదివి పూర్తి చేసింది.

"ఇటీవల మీ విశ్వజ్యోతి కొత్త రచయితలకంతగా ప్రోత్సాహం ఇవ్వడం లేదేమో అనిపిస్తోంది" వంటి పాఠకుల ఉత్తరాలు సంపాదకుని దృష్టికి తెచ్చింది.

"ఈయన కొత్త రచయిత. 'అరుదెంచని ఆమని' రచయిత ప్రాథమిక దశ సూచిస్తున్నప్పటికీ బాగుంది" అంది ప్రభావతి ఆయనతో.

'అరుదెంచని ఆమని' పడింది.

రచయిత కోసం మని ఆర్డరు వెళ్ళింది.

ఆ పూట ప్రభావతి ఎంత సంతృప్తిపడిందో మాటల్లో చెప్పలేం!

ఎదటి సినిమా హాలుచేత సగం సగం మింగబడి, తోకలు కత్తిరించబడిన క్యూ పాములలోని జనంపై జాలిపడింది ప్రభావతి.

రోజూ ఆ దారినే భోజనం తీసుకుని ఆసుపత్రివైపు వెళ్ళే అందమైన యువతి భర్తకు (భర్తకేనా?) త్వరలోనే సంపూర్ణారోగ్యం కలగాలని ఆకాంక్షించింది.

'అరుదెంచని ఆమని' బాగుందంటూ ఆఫీసుకు వచ్చిన ఉత్తరాల గుట్ట చూశాడు సంపాదకుడు. ఆయనకు ప్రభావతి తెలివితేటలపై ఉంటూ వచ్చిన నమ్మకం మరింత బలపడింది.

అలా మెచ్చుకుంటున్న ఉత్తరాల్ని కొన్నిటినీ, "పైసలుపెట్టి పత్రిక కొనడం కాలక్షేపానికి గాని కన్నీళ్లు కార్చడానికి కాదని రచయితలు గుర్తుంచుకుంటే మంచిది. 'అరుదెంచని ఆమని' నా మనస్సు పాడుచేసి కన్నీళ్లు కార్పించింది. ఇలాటివాటిని సంపాదకులు ఎందుకు వేస్తారో బోధపడదు" అనే తిట్టు బాపతు ఉత్తరాల శీర్షిక కింద వేయించింది.

ఆ మెచ్చుకుంటున్న ఉత్తరాల్ని పాఠకులు దాటేశారు. కాని ఆ తిడుతున్న ఉత్తరాన్ని చదవగానే ఆ కథ పడ్డ పాత సంచికకోసం స్నేహితుల ఇళ్లకు, లైబ్రరీలకు పరిగెట్టారు.

కీర్తి కేవలం వెన్నెలలాటిదో, ఐరావతంలాటిదో, దిక్కులకు పరిగెత్తే తెల్ల గుర్రంలాటిదో మాత్రమే కాదు. అది ఒక బ్లాక్ బ్యూటీ కూడా అని తెలుసు ప్రభావతికి.

పత్రిక తరఫున మరో కథ పంపమని ఆమె కోరడం, అలాటి అదృష్టం కోసమే ఎదురు చూస్తున్నట్టు కామరాజు దగ్గరనుంచి అది రావడం జరిగాయి.

అది ఇంకో దస్తూరిలో ఉంది. ఆ తరవాత వచ్చిన రచనలన్నీ అదే దస్తూరిలో ఉన్నాయి. 'శ్రమపడకూడదు, పాపం. అందుకే ఎవరికో చెప్పి వ్రాయిస్తున్నట్టున్నాడు' అనుకుంది ప్రభావతి.

కామరాజు కథలు పడుతున్నాయి. నెలకు కనీసం ఏభై రూపాయలైనా అతనికి వెళుతున్నాయి.

ఇతర పత్రికల్లో కూడా కామరాజు కనబడుతున్నాడు. అందుకు ప్రభావతి ఆనందపడింది.

కొద్ది నెలల్లోనే కామరాజు కథ ఒకటి ఓ ప్రసిద్ధ రచయితల కథల సంకలనంలో చేర్చబడింది. మరి కొన్నాళ్లకే ప్రత్యేకంగా కామరాజు కథలు కొన్ని సంపుటిగా వెలువడ్డాయి.

అవి అతనికేమి కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిపెడుతున్నాయో వాటితో ప్రభావతికి సంబంధం లేదు. ఆమె ఆలోచనలన్నీ వేరు. అవి అతనికి అంతో ఇంతో డబ్బు తెచ్చి పెడుతున్నాయి. అది జబ్బు నయం కావడానికి తోడ్పడుతుంది.

ఎప్పుడో ఒకనాడు తను అతని దగ్గరకి వెళుతుంది. తప్పకుండా వెళుతుంది.

ఆరోగ్యంతో మిసమిసలాడే అతని విగ్రహాన్ని చూస్తుంది; అలా, ఆనందమూ ఒలికే అతని కళ్లలోకి చూస్తుంది.

అదే ప్రభావతి కాంక్ష.

ప్రభావతి కామరాజుకు ఎన్నో ఉత్తరాలు వ్రాసింది.

"మీ సాహిత్యాన్ని బట్టి మిమ్మల్ని ప్రేమించాననుకోండి. మిమ్మల్ని ప్రేమించి, మీ సాహిత్యం అంటే ఇష్టపడ్డాను."

"'అరుదెంచని ఆమని' అని వ్రాయకండి. అది నా కెంతో బాధగా ఉంటుంది. వసంతంలా మీకు ఆరోగ్యం రావాలి. అప్పుడు ఆశలు చిగిర్చి, స్నేహం విరబూసి, ప్రేమఫలభారమైన మీ జీవితవనంలోకి నేను అడుగుపెట్టి వసంత పాట పాడగలగాలని నా కోరిక, నా తపస్సు."

ఇలాటి భావాలుండేవి ఆ ఉత్తరాల్లో. అయితే వాటిని ఎన్నడూ పోస్టు చెయ్యలేదు ప్రభావతి. పోస్టు చెయ్యలేనని రూఢిగా ముందే తెలుసును కనక తన మనస్సు అంత చక్కగా విప్పి కాగితంపై పరుచుకోగలిగింది.

ఎప్పుడో తన ప్రేమ ఫలించినపుడు ఆ ఉత్తరాలు అతని చేతికో పెట్టేసి అతను వాటిని చదువుతూ నవ్వులు ఒలకబోస్తూంటే పక్కన కూర్చుని చూపులతో ఆ నవ్వుల్ని తాగెయ్యాలనుకుంటూంది.

వసంతం వస్తోంది.

పత్రికలు ఉగాది సంచికలు వేసేటి వేళ.

కామరాజుతో ఇంటర్వ్యూ చేసి ఫోటోతో సహా తమ పత్రికలో ప్రకటించాలని విశ్వజ్యోతి సంపాదకుని సంకల్పం.

ప్రభావతి సిద్ధం.

ఎడ్రస్సునుబట్టి ప్రభావతి చేరుకున్న ఇల్లు కాకినాడ గాంధీనగరంలోని ఒక చక్కని భవంతి.

అనుమానంతోనే గేటూ తోటా దాటి లోపలికి వెళ్ళిన విజిటింగ్ కార్డు ఒక నవ్వుతున్న యువకుణ్ణి బయటికి తీసుకువచ్చింది.

"రండి" అంటూ సాదరంగా లోపలికి తీసుకువెళ్ళి హాలులో ఉన్న వాలుగు

ఎదురు కుర్చీల్లో ఒకదానిని చూపించాడు.

ప్రభావతి కూర్చుంది. ఒక పనిపిల్ల చేస్తున్న సందడి తప్పితే ఇల్లంతా ప్రశాంతంగా ఉంది.

అతనూ ఓ కుర్చీలో కూర్చున్నాడు.

ఇతను అతను కాదని, ఏదో పొరపాటు జరిగిపోయిందని గ్రహించింది ప్రభావతి.

ఎన్ని అనుమానాలో మనసులో ఉన్నా బయటపడకుండా ప్రయత్నిస్తూ, "మీతో ఇంటర్వ్యూ కని వచ్చాను. ఇప్పుడు మీ ఆరోగ్యం బాగుంది కదా?" అని అడిగింది.

"ఓ.కే. థాంక్స్" అన్నాడతను.

"ఎంతో జబ్బుపడి తరవాతనే పూర్ణారోగ్యాన్ని పొందిన మిమ్మల్ని అభినందిస్తున్నాను" అంది ప్రభావతి.

ఆ మాటలు ఆయనలో ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నట్టున్నాయి.

నేను జబ్బు పడ్డానా? జ్ఞాపకం రానట్టు మొహం పెట్టాడు కామరాజు. తరవాత గుర్తు చేసుకుంటున్నట్టు కిందిపెదాలు కూడా కదిలాయి. 'రచనల గొడవలో పడి మరిచిపోయానేమో కాని, జబ్బు పడే ఉంటాను' అనుకుంటున్నట్టు తల ఆడించాడు.

చివరికి ఈ పెద్ద మనుష్యులు ఏది అడిగినా అడిగిన కోపిస్తుంటారేమో అని భయం తోచి, చిన్న నవ్వు నవ్వేశాడు.

"హ్హ. జబ్బులు మనిషికి రాక మానవు కదా!"

ఈ నవ్వు అతనికే వదిలెయ్యాలి అనుకుంది ప్రభావతి. "బాగుంది" అని కలం తీసి ఇలా వ్రాసింది. "కామరాజుగారి రచనలో మానవాభ్యుదయంకోసం ఎంత తపన కనబడుతుందో, వ్యక్తిగత జీవితంలో స్నేహబుద్ధి పట్ల అంత నిష్కపటత కనబడుతున్నది."

చదివి వినిపించింది.

ఆపేలా నవ్వి అన్నాడతను: "మీరు చాలా సరదాకైనారు. నేను నోరు విప్పక ముందే అంతా వ్రాసుకుపోయేలా ఉన్నారు."

ఆ మాటలో చెప్పి గ్రహించి ప్రభావతి ఏమో చెప్పబోయేలోగా ఓ కుర్రాడు కాఫీ తెచ్చి వారి ముందు బల్లమీద ఉంచాడు.

"తీసుకోండి కాఫీ తీసుకోండి."

ఇద్దరూ కాఫీలు అందుకున్నారు.

'ఈ రచయిత కొంచెం అమాయకుడు. మాటిగా పెళ్ళి కాకపోతే మళ్ళీ మళ్ళీ అంటూ పోతాడేమో ప్రమాదం ఉంది' అని గ్రహించింది ప్రభావతి.

"చూడండి, 'అతని మనసు' కథ వ్రాసింది మీరు కాదా?"

"కాదు."

"దాన్ని మీరే మా ఆఫీసుకు పంపారా?"

"క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తున్నారే!"

"క్షమించండి. మీరు అలా భావిస్తే జవాబు చెప్పవద్దు."

"చెపుతానండి. ఆ కథ వ్రాసి చాలాకాలం కింద ఓ స్నేహితుడికి ఇచ్చాను. అతను దాన్ని అతని పెట్టెలో పోగొట్టుకున్నట్టు వ్రాశాడు. తరవాత అది మీ పత్రికలో కనిపించింది. వాడే దాన్ని మీకు పంపి నన్ను మాయ చేశాడనుకుని ఊరుకున్నాను."

వింటున్న ప్రభావతికి ఆ పంపినవాని ఉత్తరం, దానిలో "ఇనాటికి ఈ రచన ఒకటి నా కాగితాల్లో దొరికితే తీసి పంపు వ్రాశాను. దాన్ని మీ అనుమతితో ప్రచురించాలని కోరుతాను" అన్న వాక్యాలు జ్ఞాపకం వచ్చాయి.

పాలిపోతున్న కామరాజు ముందుకు వంగి, "అసలు అతన్ని మీరు చూశారా? అతను స్వయంగా మీ ఆఫీసుకు వచ్చి నా రచన ఇచ్చాడా? నా స్నేహితుడు స్వయంగా మీ ఆఫీసుకు..." అంటున్నాడు.

అతని మనస్సు ఎంతో కలత చెందిందని గ్రహించింది ప్రభావతి.

"మీ ఊహ సరియైనదే. కాని సరైనది కాదు..." అని ఏమో చెప్పబోయింది.

"ఎందుకని? మీరు అతన్ని చూశారు. అతనికే తగని జబ్బు. ఆ సంగతి మీకు తెలుసు."

"నా జబ్బు మీరు ఆపాదిస్తున్నారు. ఇప్పుడతను ఎక్కడున్నాడు? ఎలా ఉన్నాడు?"

ఒక్కసారిగా అతని ఉద్రేకం అంతా అణిగిపోయింది. నిట్టూర్పు విడుస్తున్నాడు.

"మాట్లాడరేం? అతను ఎక్కడ?"

"నాకు తెలీదు."

"గొప్ప స్నేహితులు!" అంది తిరస్కారపూర్వకంగా.

"మీ తెలివితేటలకూ ఊహాల్లో జీవిస్తున్నా రనిపిస్తుంది" అన్నాడు కామరాజు నిట్టూర్చుతూ. "లేకపోతే వాస్తవంలో దుర్మార్గుడుగా ఎందుకు. అతన్ని గురించి తెలుసుకుని ఏం చెయ్యగలరు మీరు? వారం రోజుల క్రితం ఆ వెంకటేశ్వరరావు ఈ ఊరు జనరల్ హాస్పిటల్ టి. బి. వార్డులో చేర్చబడ్డాడు."

## నేడు

**సి. పురుషోత్తంరావు**

నవ మాసాలు నిండిన నిండు గర్భిణిలా,
ప్లేటుఫారం చేరబోయే పొగబండిలా,
కదులుతూంది కాలమనే రథం యిలా
ఎప్పుడు చేరుతుందో ఎప్పుడే గమ్యాన్ని ఇలా.

హిమాలయ పర్వతాలపై మంచు పొరల్లా,
చిత్రగుప్తుని పట్టీలో పాపుల లిస్టులా
పెరుగుతున్నాయి పదార్థాల ధరలిలా,
అందుకే అణిగిపోతున్నాయి ఆశలిలా.

దరిద్రుని కడుపులోని ఆకలి మంటల్లా,
పెరుగుతూంది జనాభా దినదినానికి యిలా.
నిశాలాకాశంలో వెలిగే ఎన్నో తారల్లా,
వెలుస్తున్నాయి రోజురోజుకు అవసర లిలా.

వివాహమయిన కొత్తలో వెలిగే చంద్రుడిపై
ఆగిపోతున్నాడు నేటికీ ఆకాశంలో
ఆనాడు కలుగుతున్న అనుభూతులెన్ని
ఈనాడు కలగడంలేదు మరెందుకో! ★

ప్రభావతి ఆత్రత హెచ్చింది. "ఇప్పుడెలా ఉంది అతనికి?"

కామరాజు మాట్లాడలేదు.

"సరే, నే వస్తాను" అని అతని అనుమతికోసం ఆగకుండా లేచి బయటికి వచ్చేసింది ప్రభావతి.

రిక్షా ఎక్కి తిన్నగా టి. బి. వార్డులోకి వెళ్ళింది.

బయట ఒకతను నర్సు చూడ్డంలేదు కదా అని చుట్ట కాలుస్తూ రక్తం ఉమ్ముతున్నాడు. వార్డులో కొందరు నిద్రపోతున్నారు. ఓ పక్క పేకాట జోరుగా సాగిపోతోంది. ఒక మధ్యవయస్కుడు ఇంకొకతనితో అంటున్నాడు: "నా జీతం వంద దాటింది కదా. ఆ సాక్ష్యంతో కప్పకపోతే ఎప్పుడో డిశ్చార్జ్ చేసేస్తారట!

లాంటికి పోతే ఏం దారి నాకు?" ఒకతను పక్కవాడికి తన సంగతి చెబుతూ గోడు వెళ్ళ బోసుకుంటున్నాడు. ఓ యువకుడు ఏ నర్సు ప్రేమ కోసమో తెగ ఎదురు చూస్తూ వికటంగా నవ్వుతున్నాడు. ఆ మూల కూర్చున్న వాళ్ళిద్దరూ చిన్నతనంలో విస్మృతి పొగ్గి పోయారు.

అక్కడి రోగులు రోగుల్లా లేరు; ఫ్రీకాలా ఉన్నారు.

ఇక్కడ 'ఆతను' లేడు.

పదిహేను వ్యాలీ రూమ్‌లో ఓ నర్సు ప్రాణాల కోసం చూసుకుంటూంది.

ఆవిడ దగ్గరకు వెళ్ళింది ప్రభావతి. "ఇక్కడ వెంకటేశ్వరరావు అనే ఆయన ఉండాలి కదండీ!"

"అలా ఎక్కడికంటూ వెళ్ళకండి! ఈ పేషెంట్స్ లిస్టులో ఉంది చూసుకొని చెప్తే ఏం వేస్తారు?" అని సనుక్కుంటూ తల ఎత్తకుండానే జవాబిచ్చింది ఆ నర్సు.

"ఆయన బెడ్ నెంబర్ చెబుతారా?"

"ఎవరూ?"

"వై. వెంకటేశ్వరరావుగారు."

"ఆయన్ని డిశ్చార్జి చేసేసినట్టున్నారండి."

"ఎప్పుడు?"

మాట్లాడలేదు నర్సు.

ఎంత బాధ్యత గల ఉద్యోగులు!

"ఎప్పుడు డిశ్చార్జ్ చేశారాయన్ని?" అని మళ్ళీ అడిగింది.

బలవంతంమీద జ్ఞాపకం తెచ్చుకుంటున్నట్టు మొహం పెట్టింది నర్సు.

"ఆయన చనిపోయాడు."

"ఆ!"

ఉలిక్కిపడింది నర్సు. ప్రభావతి మొహం చూసి కలవరపడింది. పని కట్టిపెట్టి ఆమెవైపు జాలిగా చూసింది.

"నిన్ననే పోయారాయన. మీ కేమవుతారు?"

కళ్ళు నిండాయి. పెదవులు గిర్రున తిరిగాయి. పెద్ద బిందువులు ప్రభావతి చెక్కిళ్ళపై జారాయి.

ఆమె భుజాలు పట్టుకుని కుర్చీలో కూర్చోబెట్టింది నర్సు.

"ఆయన చాలా ఆలస్యంగా ఆ జబ్బు గుర్తించారు. పరిస్థితులు కలిసి రాగపోతే గుర్తించి చేసే దేముంది? రక్తం విపరీతంగా కక్కుకుంటున్నప్పుడు హాస్పిటల్‌లో చేర్చారు."

ఆ నర్సు తను వెళతానని చెప్పిందో లేదో కూడా ప్రభావతికి తెలియదు. ఎలాగో వచ్చి స్టేషన్లో పడింది. చీకటి పేరుకుంటున్న వెయిటింగ్ రూమ్‌లోకి పోయి ఒంటరిగా ఏడ్చింది.

మరి మూడు గంటలకు కాని రైలు లేదు.

"నేను ఊహల్లో జీవించాను. నా విశమైన మనస్సుకు ఊహాసౌధాల్లో పరిష్కారం వెతికాను. అందుకే...అందుకే..." అని తల్లడిల్లి పోతున్న ఆ లేత హృదయాన్ని ఎవరు ఓదార్చగలరు?

ప్లాట్‌ఫారంమీద ప్రకాశం సందడి హెచ్చింది.

ప్రభావతి నెమ్మదిగా తనను తాను అదుపులోకి తెచ్చుకుంది. ప్లాట్‌ఫారం మీద నిలబడింది.

రైలు వచ్చి ఆగింది.

తన ఎదురుగా నిలిచింది ఒక చిన్న పెట్టె. అందులో దీపం లేదు; చీకటి; జనం లేరు.

తన జీవితంలాటి పెట్టె. అందులోకి ఎక్కుదామనుకుని ఫుట్‌బోర్డు మీద ఓ కాలు ఉంచింది కూడా. అంతలో ఏమనుకుందో ప్రభావతి అక్కణ్ణుంచి ముందుకు సాగిపోయింది. జనంతో, వెలుగుతో నిండిన పెట్టె చూసుకుని ఎక్కేసింది.

ఒకావిడ ప్రభావతిని సాదరంగా పిలిచి చోటిచ్చింది.

గార్డు ఈల వేశాడు. రైలు కదిలింది, ఆశల తోరణంలా. ★

తెలుగులో వైష్ణవ వాఙ్మయం సృష్టించి మహోపకారం చేశారు వాళ్ళ పితం కవులు. ముఖ్యంగా పరమయోగివిలాసం రచించి, పన్నిద్దరాళ్వారుల భక్తి ప్రపత్తులను తెలుగువారికి తెలియజేసిన తిరువేంగళనాథుడు బహుధా ప్రశంసనీయుడు. ఆయన నామాంతరం చిన్నన్న. తమిళభాషాభిజ్ఞుడైన ప్రాచీనాంధ్ర మహాకవులలో ఆయన ఒకడు. "దినములోనను వేయు ద్విపద సంపాదింప నేనుట పద్యములతో పిలిపింపువాడ" అని చెప్పుకున్నాడు. "చిన్నన్న ద్విపద కెరగును......" అని మహాకవి ప్రశంస పొందుకున్నాడు.

పరమయోగి విలాసంలో ఒక్క ఆళ్వారులను గురించే కాదు చెప్పబడింది. నాథమునీ, యామునాచార్యులు, రామానుజుడు మొదలైన మహాపురుషులను గురించి కూడా ఎన్నో విషయాలు చెప్పబడినవి. ఈ ఉద్గ్రంథ రచనకు చిన్నన్నను శ్రీ వేంకటేశ్వరుడే ప్రోత్సహించినట్లు గ్రంథాదిని గల ఈ క్రింది పంక్తులవల్ల స్పష్టమవుతున్నది:

"ననునడ ద్రవిడ ప్రబంధంబు చూచి
తెనుగున రచియింపు ద్విపద రూపమున."

పెనుకొండలోని యాళ్ళ నతిక్రమించకుండా తమిళ ప్రబంధం చూచి తిరువేంగళనాథుడు కమ్మని రచన చేశాడు తెలుగులో. ఈ తమిళ ప్రబంధం ద్రావిడవేదమని ప్రసిద్ధికెక్కిన నాలాయిర దివ్యప్రబంధం. వైష్ణవ మతానుయాయులు నేటికీ దీనిని పరమ పవిత్రంగా భావిస్తారు. ఈ గ్రంథం భక్తిరసప్లుతం. ఇందులోని పాశురములు గోరుముద్దలు. పరమయోగివిలాసాన్ని కనుక పరిశీలిస్తే, మూలంలోని కొన్ని భాగాలను చిన్నన్న తెలుగు చేయడానికి యత్నించినట్లు వ్యక్తమవుతుంది. ఈ క్రింది ఉదాహరణలు పరిశీలించండి:

ఆళ్వారులలో భూతత్తాళ్వారు రెండవవాడు. ఆయనవి నూరు పాశురములు నాలాయిర ప్రబంధంలో అందాలు దిద్దుకున్నవి.

"అన్బే తకళియా, ఆర్వమే నెయ్యాగ
ఇన్బురుకు సిందై యిడు తిరియా, నన్బురికి
జ్ఞానచ్చుడర్ విళక్కేట్రినేన్ నారణర్కు
జ్ఞానత్తమిళ్ పురిన్ద నాన్ —"

అనే ఆయన భక్తిగీతం చాల ప్రసిద్ధమయింది. దీనిని తిరువేంగళనాథు డిలా తెలుగు చేశాడు:

"....................ప్రేమ
పంతియు, మితిలేని భక్తియే చమురు,
నానందభరిత హృదబ్జంబె వత్తి
గా నొనరించి, వికాసమ్ము యాత్మం
దినమొందు జ్ఞానంబు దీపంబుం జేసి
పెరిమె నారాయణార్పితముం గావించె....."

పొయ్‌గై ఆళ్వారు కూడా పేర్కొనదగిన భక్తకవి. ఆయన ఇలా అన్నాడు ఒక పాశురంలో :

"వైయం తకళియా, వార్కడలే నెయ్యాగ
వెయ్య కదిరోన్ విళక్కాగ, చెయ్య
చుడర్ ఆళియాన్ అడిక్కే శూట్టినేన్ శొల్‌మాలై
ఇడర్ ఆళి నీంగుగవే యెన్ఱు."

దీనికి చిన్నన్న చేసిన ఈ క్రింది తెనుగుసేత చూడండి, ఎంత మనోజ్ఞంగా ఉన్నదో!

"ధరణి ప్రమిదయు, సముద్రంబులు నేయి,
యురుణు దీపముం జేసి, యురుజాంశుతతుల
గారాబు చక్రంబుకై బాన్పినట్టి
సిరజాక్షున కిచ్చె సీరాజనంబు."

ఈ అనువాదాలు సహృదయులను అలరించు ననుటలో సందేహం లేదు. అతేకాదు; మూలానివేయుంగా కూడా ఉన్నవి. మూలంలోని రామణీయకం అనువాదంలోకూడా చోటు చేసుకోవడం ఎంతైనా హర్షింపదగిన విషయం. అనువాదకుడు ఉభయ భాషలలోనూ పండితుడై ఉండడంతోపాటు, అనువాదం చేస్తున్న భాషలో వైదుష్యము కలిగిన రచయిత అయినప్పుడే, అతని అనువాదం మూలవిధే